క్లుప్తంగా

నూతన కమిటీ ఎన్నిక

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో ఎస్టీయూ–టీఎస్ జిల్లా కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఎన్ను కున్నారు. అధ్యక్షుడిగా కల్లూరి రమేష్, ప్రధాన కార్యదర్శిగా దేవులపల్లి గణేశం, ఉపాధ్యక్షుడిగా బకనగారి జంగయ్య, కార్యదర్శులుగా సుదర్శన్‌రెడ్డి, గణేష్, ఆర్థిక కార్యదర్శిగా మట్టయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. సమావేశంలో చంద్రమౌళి, నర్సిరెడ్డి, నర్సింహ, నాగభూషణం, ఊషయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా అవిశెట్టి కిరణ్



నియామక పత్రం అందుకుంటున్న కిరణ్

మోత్కూరు : యూత్ కాంగ్రెస్ మోత్కూరు మండల అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన అవిశెట్టి కిరణ్‌ను నియమిస్తూ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బర్రె నరేష్ మంగళవారం నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా పుల్లె నరేష్



నియామక పత్రాన్ని అందజేస్తున్న మహేందర్‌రెడ్డి

యాదగిరిగుట్ట: బీఆర్‌ఎస్ ఆలేరు నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్‌గా యాదగిరిగుట్ట మండలం మహబూబ్‌పేటకు చెందిన పుల్లె నరేష్ యాదవ్‌ను నియమిస్తూ మంగళవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను సోషల్ మీడియా ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తాళ్లపల్లి నాగరాజు, బీర్ల మహేష్, నవీన్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని మంగళవారం ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుబ్బూరు బీరుమల్లయ్య, ఎంపీటీసీ వుడుత శారద ఆంజనేయులు, నాయకులు ఎడ్ల సత్తిరెడ్డి, అతికం లక్ష్మీనారాయణ, దొంకేన ప్రభాకర్ గౌడ్, ఎడ్ల దర్శన్ రెడ్డి, జిన్న నర్సింహ, గజ్జి గోపాల్, ఎండీ బాబా, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్సీ కృష్ణారెడ్డిని కలిసిన జిట్టా బాలకృష్ణా రెడ్డి

భువనగిరి : మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డిని మంగళవారం పట్టణంలోని ఆయన నివాసంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు జిట్టా బాలకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువతో సన్మానించారు. ఆయనను కలిసిన వారిలో కౌన్సిలర్ గోమారి సుధాకర్, కో ఆప్షన్ సభ్యుడు రాచమల్ల రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వంట పాత్రల బహూకరణ



వంట పాత్రలు అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

బొమ్మలరామారం : మండలంలోని జలాల్‌పూర్ గ్రామంలోని జెడ్పీ హై స్కూల్‌లో చదువుకున్న 1982–83 బ్యాచ్ పూర్వ విద్యార్థులు మంగళవారం పాఠశాలకు వంట పాత్రలను బహూకరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగిశెట్టి వెంకటేష్, హెడ్మాస్టర్ పెండెం నాగార్జున, ఎంపీటీసీ మడిగె నర్సింహులు, ఎస్‌ఎంసీ చైర్మన్ భవాని, దూసరి వీరయ్య, పూర్వ విద్యార్థులు కొకుట్ల సుదర్శన్, బిల్లా మధుకర్, సుచితా రెడ్డి, ఉమా రెడ్డి, స్నేహలత రెడ్డి, వీరాంజనేయమ్మ రెడ్డి, సాయిలు గౌడ్, గుమ్మడి అంజిరెడ్డి, పెంట రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా రాంజీ నాయక్ చౌహాన్ జన్మదినం

రాజాపేట : మండల కేంద్రంలో లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రాంజీ నాయక్ చౌహాన్ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహేందర్ గౌడ్, బుడిగె పెంటయ్య గౌడ్, బొంత సుధాకర్, ఇంజ నరేష్, రంగ నరేష్ పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

రామన్నపేట : మండలకేంద్రానికి చెందిన గాదె రామలింగయ్య రమణ దంపతులు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. వారి పిల్లలకు సమిష్టి సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో బందెల రాములు, చాంద్, శ్రీనివాస్, మల్లేశం, నరేష్, రాజు, బద్రి, ప్రమోద్, సాయి, సతీష్, మధు పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో వీరి పాత్ర కీలకం



భువనగిరి: ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకంగా ఉంటుంది. ఓటరు నమోదు నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు వరకు బీఎల్‌ఓ నుంచి పైస్థాయిలో జిల్లా ఎన్నికల అధికారి వరకు సమన్వయంతో పనిచేస్తేనే ఎన్నికలు సజావుగా సాగుతాయి. జిల్లాలో పూర్తిస్థాయిలో భువనగిరి, ఆలేరు నియోజకవర్గాలు ఉన్నాయి. ఆయా నియోజకవర్గాల పరిధిలో మొత్తం ఓటర్లు 4,39,100 మంది ఉండగా 566 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. కాగా జిల్లాలో ఒక జిల్లా ఎన్నికల అధికారి, ఇద్దరు రిటర్నింగ్ అధికారులు ఉండగా 566 మంది ప్రిసైడింగ్ అధికారులు ఉన్నారు.

◆ **జిల్లా ఎన్నికల అధికారి**

కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తారు. అధికారులకు విధుల కేటాయింపు మొదులుకొని వారికి శిక్షణ ఇచ్చే కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. ప్రతి నిత్యం సమీక్షల ద్వారా అధికారులకు దిశా నిర్దేశం చేస్తారు. ఓటరు జాబితా తయారు నుంచి ఓట్ల లెక్కింపు వరకు ఆయనదే బాధ్యత ఉంటుంది.

◆ **రిటర్నింగ్ అధికారి (ఆర్‌ఓ)**

ప్రతి నియోజకవర్గానికి ఒక రిటర్నింగ్ అధికారి ఉంటారు. వీరిని ఎన్నికల సంఘం నియమిస్తుంది. వారు తమ పరిధిలో ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తారు. నామినేషన్ స్వీకరణ, పరిశీలన, తిరస్కరణ, అభ్యర్థుల తుది జాబితా ప్రకటన, సిబ్బంది నియామకం, శిక్షణ, ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి వరకు ఆయనదే బాధ్యత ఉంటుంది.

◆ **ఓటరు నమోదు అధికారులు**

ఓటరు జాబితా తయారీలో ఓటు నమోదు అధికారులదే కీలక పాత్ర. అర్హులైన వారి పేర్లు జాబితాలో వచ్చేలా చూడాలి. ఇందులో తప్పులుంటే స్థానికంగా ఉండే అధికారులను సంప్రదించాలి.

◆ **ప్రిసైడింగ్ అధికారి (పీఓ)**

ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. పోలింగ్‌కు అవసరమైన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు, ఇతర సామగ్రి తీసుకొస్తారు. ఆ కేంద్రం పూర్తి బాధ్యత ఆయనదే. వీరికి సహాయంగా అదనపు ప్రిసైడింగ్ అధికారి ఉంటారు. వీరితో పాటు ముగ్గురు పోలింగ్ అధికారులుఉంటారు. పోలింగ్ ప్రారంభానికి ముందు ఈవీఎంలు పనిచేస్తున్నాయా లేదా పరిశీలిస్తారు.

◆ **బూత్ లెవల్ అధికారి(బీఎల్‌ఓ)**

గ్రామ, పట్టణ స్థాయిలో పనిచేసేవారిని బూత్ లెవల్ అధికారి అంటారు. వీరు అర్హులైన వారి అందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేలా చూడాలి. కొత్తగా ఓటర్ల నమోదుతో పాటు మార్పులు, చేర్పులకు సంబంధించిన దరఖాస్తు ఫారాలు వారి వద్దనే ఉంటాయి. ఓటరు జాబితా తయారీలో పైస్థాయి అధికారులకు సహకరిస్తారు.

బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యం

● బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి



ఓటు అభ్యర్థిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

భువనగిరి: బీజేపీతోనే సుస్థిర పాలన సాధ్యమని భువనగిరి బీజేపీ అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. మంగళవారం ఉదయం పట్టణంలోని పెద్దచెరువు, ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్‌ను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కుటుంబ పాలనకు చరమగీతం పాడాలన్నారు. భువనగిరిలో ఇప్పటి వరకు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. బీజేపీ పార్టీని గెలిపిస్తే భువనగిరిలో ఐటీ కంపెనీల ఏర్పాటు చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్లమాస వెంకటేశ్వర్లు, కోల్లోజు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు పలువురి రాజీనామా

మునుగోడు : బీఆర్‌ఎస్ పార్టీకి మునుగోడు మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు మంగళవారం రాజీనామా చేశారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడి విధానాలు నచ్చక తాము పార్టీకి రాజీనామా చేస్తున్నామని వారు పేర్కొన్నారు. ఏ పార్టీలో చేరుతామనేది త్వరలో నిర్ణయం తీసుకుంటామన్నారు. రాజీనామా చేసినవారిలో మునుగోడు వైఎస్ ఎంపీపీ అనంత వీణలింగస్వామి, చల్మెడ ఉప సర్పంచ్ లక్ష్మి, జ్యోతిశ్రీనివాస్, జితేందర్ రెడ్డి, పగిళ్ల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా

● బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి



మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి: ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారం బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమవుతుందని బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో నిర్వహించిన ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన అంశాన్ని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానన్నారు. అర్హులైన ఆర్యవైశ్యులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లతో పాటు ఇంటి స్థలాలను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. మరో సారి బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి గెలిపించి అధికారంలోకి వస్తే సమస్యలను పరిష్కరించుకోవచ్చన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు, తెలంగాణ ఉద్యమ నాయకులు జిట్టా బాలకృష్ణారెడ్డి, కౌన్సిలర్ చెన్న స్వాతి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక

భువనగిరిరూరల్ : మండలంలోని అనాజీపురం గ్రామానికి చెందిన పలువురు యువకులు మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు జనగాం పాండు, అనాజీపురం ఎన్నికల ఇంచార్జి సూరేపల్లి రమేష్, గ్రామ అధ్యక్షుడు బత్క అశోక్, అరవింద్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని పులిగిల్లలో మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి వనితను, వెల్వర్తిలో ఆయన కుమార్తె మన్విత రెడ్డి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాగా ప్రభుత్వ పథకాలు అన్నీ బీఆర్‌ఎస్ కార్యకర్తలకే ఇస్తున్నారని ఆరోపిస్తూ ఆయా గ్రామాలకు చెందిన పలువురు వారి ప్రచారాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయగా పోలీసులు సర్దిచెప్పారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

చౌటుప్పల్ : ఈ నెల 11న హైదరాబాద్‌లో నిర్వహించనున్న విశ్వరూప మహాసభకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను మంగళవారం ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేపట్టాలన్నారు. విశ్వరూప మహా సభకు తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ, బోయ లింగస్వామి, వెంకటేష్, సాయిలు, శ్యామ్, లింగస్వామి, శంకర్, నరేష్, స్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

రాజాపేట : మండలంలోని నెమిల గ్రామ పంచాయతీ కార్మికుడు బరుగు ఆనందం అనారోగ్యంతో ఇటీవల మృతి చెందాడు. మంగళవారం గ్రామ పంచాయతీ కార్మికులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 10వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ



భువనగిరి : నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న భారతీయ స్వదేశీ కాంగ్రెస్ అభ్యర్థి మైసయ్య



ఆర్‌ఓకు నామినేషన్ పత్రాన్ని అందజేస్తున్న ఎక్తా పార్టీ అభ్యర్థి రేణుకుంట్ల ముఖేష్

● ఆలేరులో నిల్, భువనగిరిలో ఇద్దరు నామినేషన్లు దాఖలు

భువనగిరి : అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతుంది. ఇందులో భాగంగా మంగళవారం భువనగిరి ఆర్‌ఓ కార్యాలయంలో ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. ఇందులో భారతీయ స్వదేశీ కాంగ్రెస్ పార్టీ తరఫున పల్లెర్ల మైసయ్య, ప్రజా ఎక్తా పార్టీ నుంచి రేణుకుంట్ల ముఖేష్‌లు నామినేషన్ పత్రాలను ఆర్‌ఓ అమరేందర్‌కు అందజేశారు. ఇప్పటి వరకు భువనగిరి నియోజకవర్గం నుంచి 8 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసినట్లు అధికారులు తెలిపారు.

ఆలేరులో నిల్..

యాదగిరిగుట్ట: అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా ఆలేరులో మంగళవారం ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని రిటర్నింగ్ అధికారి వీరారెడ్డి స్థానిక విలేకరులకు తెలిపారు. బుధవారం నుంచి నామినేషన్ల స్వీకరణ ఊపందుకోనుంది.

రాజ్యాధికారం కోసం ఐక్య ఉద్యమాలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎర్ర రాజేష్

బొమ్మలరామారం : రాజ్యాధికారం కోసం బహుజనులు ఐక్య ఉద్యమాలు చేయాలని సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా(ఎస్‌పీఐ) రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర రాజేష్ అన్నారు. మండలంలోని గోవింద్‌తండా మంగళవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్మిక చట్టాల అమలుకు ఎస్‌పీఐ నిరంతరం పోరాటం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల హామీలను అమలు చేయలేదని ఆ పార్టీ కార్యకర్తలకే ప్రభుత్వ పథకాలను కట్టబెట్టిందని ఆరోపించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాండు నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కన్వీనర్ రామచందర్, ఆదాం గోవింద్ నాయక్, హర్య నాయక్, దోహలి బాయి, మనీ బాయి, దర్శన్ బాయి, లక్ష్మి బాయి, దినేస్ నాయక్, లింగ నాయక్, అఖిల్, రేణుక, మొల్యా, శాంతి, అచ్చమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు ప్రజలు సహకరించాలి



మోటకొండూర్ : కవాతు నిర్వహిస్తున్న పోలీసులు



గుండాల : వాహనాలు తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది

మోటకొండూర్: అసెంబ్లీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో జరిగేలా ప్రజలు, రాజకీయ నాయకులు సహకరించాలని ఎస్‌ఐ తేజంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఎలాంటి భంగం కలిగించినా కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై దేవేందర్, రమేష్, వెంకటేష్, దుర్గభవాణి, సిద్దిక్, సంతోష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

గుండాల : ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫ్లయింగ్ స్క్వాడ్ సయ్యద్ సఫియోద్దిన్, ఏఎస్‌ఐ షేక్ మదార్, సిబ్బంది వెంకటేశ్వర్లు, మహ్మద్ పాషా ఉన్నారు.

నేడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి నామినేషన్



భువనగిరి టౌన్ : భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కుంభం అనిల్‌కుమార్ రెడ్డి బుధవారం నామినేషన్ వేయనున్నారు. సాయిబాబా ఆలయం నుంచి కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి మధ్యాహ్నం 1.30 గంటలకు ఆర్డీఓ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఆయన వెంట డీసీసీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డితో పాటు మరికొందరు ముఖ్యులు రానున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు.

కురిసిన వర్షం.. తడిసిన ధాన్యం



అడ్డగూడూరు : ధాన్యం రాశిలో నిలిచిన వర్షపు నీటిని తీస్తున్న రైతు

అడ్డగూడూరు : మండల వ్యాప్తంగా సోమవారం రాత్రి వర్షం కురిసింది. దీంతో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసింది. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యంపై కప్పడానికి టార్పలిన్ అందుబాటులో లేవని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ధాన్యం రాశులపై కప్పుకోవడానికి పట్టాలు ఇవ్వాలని పలువురు రైతులు కోరారు.

యాదగిరిగుట్ట: మండలంలో మంగళవారం వర్షం కురిసింది. దీంతో పట్టణంలోని రోడ్లన్నీ జలమయంగా మారాయి. దీంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. సాయంత్రం చల్లని గాలులు వీచాయి.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక



భువనగిరిరూరల్ : కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరి రూరల్ : మండలంలోని చీమలకొండూర్ సర్పంచ్ జిలుగు సతీష్, పవన్, మాజీ ఎంపీటీసీ రేగు జంగులుతో పాటు పలువురు నాయకులు మంగళవారం కాంగ్రెస్ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామానికి చెందిన వారాల లచ్చిరెడ్డి, వారాల దామోదర్‌రెడ్డి, మన్నెం రంగారెడ్డి, వారాల శ్రవన్ రెడ్డి, వారాల శ్రీకాంత్‌రెడ్డి, మేకల మహేశ్, సయ్యద్ కమాల్, సలీమ్, సయ్యద్ అలీతో పాటు పలువురు నాయకులు మంగళవారం డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పాక మల్లేశ్, కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షుడు మర్రి నర్సింహా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సామ మోహన్‌రెడ్డి, టింగిల్‌కార్ వెంకటేశ్, చింతల శ్రీశైలం పలువురు నాయకులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలి

ఆత్మకూరు(ఎం): పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆడెపు అండాలు అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడారు. పోలింగ్ కేంద్రాల్లో ర్యాంప్ సౌకర్యాలను, విద్యుత్ వసతి, మంచినీటి వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి ఇబ్బందులు కలుగుకుండా చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో ఎంపీడీఓ ఎండీ నిరంజన్, ఎంపీఓ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

యాదగిరిగుట్ట: కాంగ్రెస్, సీపీఐ పొత్తులో భాగంగా ఆలేరు నియోజకవర్గంలో బీర్ల ఐలయ్యకు తమ మద్దతును ప్రకటిస్తున్నామని, ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో కాంగ్రెస్, సీపీఐ ఉమ్మడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, చెక్క వెంకటేష్, బండి జంగమ్మ, కుసుమ హరిచంద్ర, ఉప్పల ముత్యాలు, ఏఐవైఎఫ్ రాష్ట్ర కోశాధికారి పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శులు జిల్లా జానకి రాములు, గాదెగాని మాణిక్యం, రాంచందర్, దుర్గయ్య, ఇంజ హేమలత, బబ్బూరి శ్రీధర్, పేరబోయిన బంగారి, గుడిపాటి మధుసూదన్‌రెడ్డి, యాదగిరి తదితరులున్నారు.

ఎన్నికల్లో యువ ఓటర్లే కీలకం

● వారిని ఆకట్టుకునేందుకు అన్ని రాజకీయ పార్టీల ప్రయత్నాలు
● సోషల్ మీడియాను వినియోగించుకుంటున్న పార్టీలు
● ఆలేరులో 18 నుంచి 39 వయసు వారి ఓటర్ల సంఖ్య 1.15లక్షలు

యాదగిరిగుట్ట: ప్రస్తుతం జరుగుతున్న శాసనసభ ఎన్నికల్లో యువత ఓట్లు కీలకంగా మారనున్నాయి. వివిధ రాజకీయ పార్టీల నుంచి పోటీ చేయనున్న అభ్యర్థుల విజయ అవకాశాల్లో వారు ప్రధాన పాత్ర పోషించనున్నారు. ఆలేరు నియోజకవర్గంలో 2,27,738 ఓట్లు ఉండగా.. ఇందులో 18 నుంచి 39 ఏళ్ల వయసున్న వారి ఓట్లు 1,15,228 ఉన్నాయి. దీంతో ఆయా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు యువత ఓట్లపై దృష్టి పెట్టారు. ఆలేరు నియోజకవర్గంలో 8మండలాలు, రెండు మున్సిపాలిటీలున్నాయి. 18–19 ఏళ్ల మధ్య వయసు గల యువత ఇటీవల ఓటరుగా నమోదు చేసుకున్నారు. ఈ నెల 4న ఎన్నికల సంఘం ప్రకటించిన నూతన ఓట్లలో 7,100 మంది ఓట్లు నమోదు చేసుకున్నట్లు అధికారులు తెలిపారు. గత నెల 31 వరకు నూతన ఓటరు నమోదుకు ఎన్నికల సంఘం అవకాశం ఇవ్వడంతో మరికొంత మంది ఓటరుగా నమోదు కానున్నారు.

యువ ఓటర్లను ఆకట్టుకునేందుకు..

యువ ఓటర్లను ఆకట్టుకోవడానికి ప్రధాన రాజకీయ పార్టీలు ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. ప్రధానంగా సోషల్ మీడియాను వేదికగా చేసుకుని సందేశాలు పంపిస్తున్నాయి. నియోజకవర్గంలో గ్రామస్థాయిలో బలంగా ఉన్న యువతను పార్టీల్లో చేర్చుకునేందుకు అన్ని పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించడంతో వారు యువతను తమ పార్టీల్లో చేర్చుకుంటున్నారు. నియోజకవర్గంలోని ఆయా గ్రామాల్లోని యువతను ఆకర్షించేందుకు హామీలు గుప్పిస్తున్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం

యాదగిరిగుట్ట రూరల్: 108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం.. మండలంలోని గౌరాయపల్లి గ్రామంలో బీహర్ ప్రాంతానికి చెందిన భార్య భర్తలు సంతోషి, రాజేందర్ గత కొన్ని రోజులుగా కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సంతోషికి పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలోనే సంతోషి ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చిందని అబులెన్స్ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ బీరకాయల మహేష్ తెలిపారు. తల్లి క్షేమంగా ఉండగా, శిశువు బరువు తక్కువగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించినట్లు తెలిపారు.

అధికారులను బదిలీ చేయాలని ఫిర్యాదు



ఫిర్యాదు ఇస్తున్న యుగేందర్

మోత్కూరు : తుంగతుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్న ఎన్నికల అధికారులను బదిలీ చేయాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ నాయకుడు, అడ్వకేట్ పన్రెపాటి యుగేందర్ మంగళవారం రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. సూర్యాపేట డీఎస్పీ నియోజకవర్గంలోని తహసిల్దార్‌లు, ఎస్‌ఐలు, సీఐలు అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తూ ప్రతిపక్షాలకు చెందిన పార్టీల నాయకులను, కార్యకర్తలను, ప్రజలను బెదిరిస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ముదిగొండ రాములుకు పరామర్శ

భువనగిరి రూరల్ : అనారోగ్యంతో బాధపడుతున్న సీపీఐ మండల కార్యదర్శి ముదిగొండ రాములును మంగళవారం సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీ రాములు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంఘం కార్యదర్శి బండి జంగమ్మ, కళ్లెం క్రిష్ణ, జానకి రాములు ఉన్నారు.

గొంగిడి మహేందర్ రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరిక

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట పట్టణంలో మంగళవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కల్లూరి రాంచంద్రారెడ్డి సమక్షంలో ఐఎన్‌టీయూసీ మండల అధ్యక్షుడు పస్నూనూటి మురళి, వర్తక సంఘం, నాయీ బ్రాహ్మణ సేవ సంఘం నాయకులు, బీసీ కాలనీ కాంగ్రెస్ నాయకులు, చిన్నకందుకూర్‌కు చెందిన గవ్వల సిద్దులు, నమిలే మహేందర్, రమేష్, గుండాల మండలం అనంతారం గ్రామానికి చెందిన బొట్ల యాకూబ్, ఎండీ అజ్మీద్‌లు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీటీసీ ఎర్ర పోశయ్య, మాజీ సర్పంచ్ నమిలే పాండు, గ్రామ శాఖ అధ్యక్షులు కట్ట మల్లేష్, నాయకులు నేతి నర్సింహరెడ్డి, కొరుటూర్ మల్లేష్, కల్వకొలను సతీష్‌రాజ్, మాటూరి బాలయ్య తదితరులున్నారు.

రాజాపేట : మండలంలోని కొత్తజాల గ్రామంలో మంగళవారం బీఆర్‌ఎస్ పార్టీ సమావేశం నిర్వహించారు. సమావేశానికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేంద్ రెడ్డి హాజరై మాట్లాడారు. అనంతరం సింగారం, చల్లూరు, కుర్రారం గ్రామాలకు చెందిన కొవ్వూరి కర్ణాకర్, తమ్మడి నాగరాజు, ద్యాప కుమార్, నీల నర్సయ్య, బొడ్డు భాస్కర్, ఎర్రగుంట కిషన్, తుమ్మల బాలయ్య, లక్ష్మీనారాయణ, సత్యనారాయణతో పలువురు నాయకులు ఆయన సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యాక్రమంలో జిల్లా నాయకుడు కల్లూరి రామచంద్రారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కంచర్ల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు గొల్లపల్లి రాంరెడ్డి, భాస్కర్‌గౌడ్, తిరుమలేష్, వీరేషం, నీరటి బాలనర్సయ్య, నర్సింహులు, రామచంద్రారెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వివిధ పార్టీల నుంచి బీజేపీలో చేరిన నాయకులు

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామానికి చెందిన పలువురు నాయకులు తుంగతుర్తి బీజేపీ అభ్యర్థి కడియం రామచంద్రయ్య సమక్షంలో మంగళవారం బీజేపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో వరికుప్పల శ్రీనివాస్, శివరాత్రి వెంకటేష్, శివరాత్రి నర్సయ్య, రవి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ నాయకుడు గోవింద్‌రెడ్డి, మోతీరాంతండాకు చెందిన హరినాయక్ మంగళవారం బీజేపీ అభ్యర్థి పడాల శ్రీనివాస్ ఆలేరు ఎన్నికల ఇన్‌చార్జ్, కర్నాటక ఎమ్మెల్యే చంద్రుల మని నాయక్ సమక్షంలో బీజేపీలో చేరారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ, వెంకటేశం, వనిత , రమేశ్, సైదులు పాల్గొన్నారు.

● ప్రమాదకరంగా పొట్టిమర్రి కల్వర్టు



పొట్టిమర్రి కల్వర్టుపై ఏర్పడిన గుంతలు, తేలిన చువ్వలు

రాజాపేట: మండలంలోని పొట్టిమర్రి కల్వర్టు ప్రమాదకరంగా మారింది. పైనుంచి వస్తున్న వరద ప్రవాహానికి కల్వర్టుపై గుంతలు ఏర్పడి ఇనుప చువ్వలు తేలాయి. కల్వ ర్టుపై నిత్యం రాజాపేట నుంచి యాదగిరిగుట్ట, హైదరాబాద్‌కు వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. కల్వర్టుపై ఏర్పడ్డ గుంతలతో వాహనాలదారులకు ఇబ్బందిగా మారింది. రాత్రివేళలో గుంతల్లో తేలిన ఇనుప చువ్వలు కనిపించక వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఇప్పటికే పలువురు జారిపడి గాయాలపాలయ్యారు. బ్రిడ్జి నిర్మాణానికి రూ.4కోట్ల 80లక్షలకు పైగా నిధులు మంజూరయ్యాయి. కానీ పనులు మాత్రం ప్రారంభం కాలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కల్వర్టుపై ఏర్పడ్డ గుంతలు, ఇనుప చువ్వలు సరిచేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.